
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

ఆదివారం 15 జూన్ 2025



ఉష్ణోగ్రత (అంచనా)

15-6-2025	గరిష్ఠం	కనిష్ఠం
గుంటూరు	35	27
తెనాలి	36	27
నరసరావుపేట	33	26
బాపట్ల	36	26
రెంటచింతల	34	26
చీరాల	36	27

ధాన్యం.. ధనమేది?

- రైతులకు రూ.25.33 కోట్లు బకాయి
- పల్నాడు, బాపట్ల జిల్లాల్లో అన్నదాతల ఆందోళన
- 24 గంటల్లో చెల్లింపులని.. నెల దాటినా అందని వైనం
- ఖరీఫ్ సాగుకు డబ్బు అందుతుందా లేదా అన్న ఆందోళన

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ముప్పాళ్ల మండలానికి చెందిన రైతు చలపతిరావు రైతు సేవా కేంద్రం ద్వారా 94.4 క్వింటాళ్ల ధాన్యం గత నెల 10న విక్రయించారు. ఇదే మండలానికి చెందిన కోటేశ్వరరావు 44 క్వింటాళ్లు, వెంకటేశ్వర్లు 6.4 క్వింటాళ్ల ధాన్యం 36 రోజుల క్రితం ధాన్యం విక్రయించారు. అయితే వీరి ముగ్గురి ఖాతాల్లో నేటికి ఒక్క రూపాయి కూడా నగదు జమ కాలేదు. వీరు ముగ్గురే కాదు పల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఇలాంటి వారు వందల సంఖ్యలోనే ఉన్నారు. రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం విక్రయించిన రైతులకు 24 గంటల్లో నగదు చెల్లిస్తున్నామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్తున్నారు. అయితే ఆ మాటలు అమలుకు నోచుకోవడం లేదు. ధాన్యం విక్రయించి నెల దాటినా, నేటికీ చేతికి ధనం అందకపోవడంతో అన్నదాతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ సాగు ప్రారంభమైంది. ఈ పరిస్థితుల్లో పెట్టుబడికి నగదు అందివ్వాలని రైతులు కోరుతున్నారు. ధాన్యం విక్రయించినా నగదు చేతికి అందకపోవడంతో అప్పులకు వడ్డీ పెరిగిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



ధాన్యం నిల్వలు

అన్నదాతల అయోమయం..

ప్రైవేట్ వ్యాపారులకు విక్రయించి నగదు చెల్లింపులో జాప్యం జరిగితే న్యాయం కోసం రైతులు ప్రభుత్వాన్ని ఆశ్రయిస్తారు. అయితే ప్రభుత్వమే కొనుగోలు చేసి, చెల్లింపుల్లో జాప్యం చేస్తుండటంతో తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో రైతులున్నారు. మద్దతు ధర లభిస్తుందనే ఆశతో వందలాది మంది రైతులు రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం విక్రయించారు. పల్నాడు జిల్లాలో 359 మంది రైతులకు రూ.6.33 కోట్లు, బాపట్ల జిల్లాలో 1200 మంది రైతులకు సుమారు రూ.19 కోట్లు చెల్లించాలి. ధాన్యం డబ్బు ఎప్పుడు వస్తుందో తెలుసుకునేందుకు రైతులు రైతు సేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. ధాన్యం కొనుగోళ్లపై పౌరసరఫరాల శాఖ డీఎం నారదమణిని వివరణ కోరగా ఎఫ్‌సీఐ నుంచి నిధులు విడుదలలో జాప్యం జరిగిందని, త్వరలోనే రైతుల ఖాతాల్లో నగదు జమవుతుందన్నారు.



డీసీఎంఎస్ చైర్మన్ హరిబాబు దంపతులను సత్కరిస్తున్న కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎమ్మెల్యేలు పుల్లారావు, యార్లగడ్డ, మన్నవ మోహనకృష్ణ, తులసీ రామచంద్రప్రభు

కష్టపడే వారికే గుర్తింపు

- నామినేటెడ్ పదవుల్లో సిఫార్సులుండవ్
- జగన్‌లాంటి వ్యక్తులను రాకుండా చూసుకోవాలి
- 'తల్లికి వందనం' పథకంతో వైసీపీకి మరణ శాసనం
- క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ఒక్కొక్కటిగా హామీల అమలు
- డీసీఎంఎస్ చైర్మన్ వద్రాణం సత్కార సభలో కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని

గుంటూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నామినేటెడ్ పదవుల్లో ఎవరి సిఫార్సులుండవని, కష్టించి పనిచేసిన కార్యకర్తలకు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌లు తప్పక గుర్తింపు ఇస్తారని కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ(డీసీఎంఎస్) చైర్మన్ వద్రాణం హరిబాబునాయుడి అభినందన సభ స్థానిక ఏ కన్వెన్షన్ హాల్లో శనివారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పెమ్మసాని మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నా ఇచ్చిన హామీల కోసం సీఎం చంద్రబాబు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు అమలు చేసిన 'తల్లికి వందనం' పథకం వైసీపీకి మరణ శాసనం లాంటిదన్నారు. సంక్షేమం, అభివృద్ధి అజెండాగా అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబు నాయకత్వం కావాలని, జగన్‌లాంటి విధ్వంసకారుడు రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ పార్టీలో కష్టించి పనిచేసిన వారందరికీ పదవులు వస్తాయని, ఎవరూ నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు.

డీసీసీబీల్లో దోపిడీ: గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ

వైసీపీ హయాంలో జిల్లా సహకార సెంట్రల్ బ్యాంకుల్లో ఆ పార్టీ నాయకులు పందికొక్కుల్లా దోచుకుతిన్నారని గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ఆరోపించారు. డీసీసీబీల్లో జరిగిన అవినీతిని వెలికి తీస్తామని, అవినీతిపరులను వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. అనంతరం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే ఎండీ నసీర్ అహ్మద్, డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, ఏపీ ఐటీ సంస్థ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, తులసీ గ్రూపు సంస్థల చైర్మన్ తులసీ రామచంద్రప్రభు, డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కూటమి నేతలు పాటిబండ్ల నాగేశ్వరరావు, తాడిశెట్టి మురళీమోహన్, తాళ్ల వెంకటేష్‌యాదవ్, గాదె వెంకటేశ్వరరావు, బోనబోయిన శ్రీనివాస్‌యాదవ్, కన్నా రవిదేవరాజ్, కార్పొరేటర్లు హరిబాబును ఘనంగా సత్కరించారు.



రక్త నిల్వలను పెంచేందుకు కృషి

- రెడ్ క్రాస్‌ను వైసీపీ కలుషితం చేసిందంటూ వ్యాఖ్యలు
- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

గుంటూరు(తూర్పు), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో రక్త నిల్వలను గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. ప్రపంచ రక్త దాతల దినోత్సవం పురస్కరించుకుని శనివారం గుంటూరులోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏడాదికి 5 లక్షల 33 వేల యూనిట్లు అవసరమని, ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థలకు చెందిన బ్లడ్ బ్యాంకుల్లో దాదాపు 7 లక్షల యూనిట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. దానిని 10 లక్షలకు పెంచేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. రోజురోజుకి పెరుగుతున్న రక్తహీనత, క్యాన్సర్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని ఈ నిల్వలను మరింతగా పెంచాలన్నారు. రక్త సేకరణలో స్వచ్ఛంద సంస్థల పాత్ర అభినందనీయమన్నారు. ప్రతి ఏడాది అవసరమైన 5 లక్షల యూనిట్లలో 20 శాతం రెడ్ క్రాస్ ద్వారానే అందుతుందని చెప్పారు. అటువంటి రెడ్ క్రాస్‌ని గత వైసీపీ ప్రభుత్వం పూర్తిగా కలుషితం చేసిందన్నారు.

బియ్యాన్ని బొక్కేశారు



- ఎండీయూల దారి మళ్లింపు బట్టబయలు
- ప్రతీ నెలా గుంటూరులో 5 శాతం పక్కదారి
- బాపట్ల, పల్నాడు జిల్లాల్లో కనిపించని వ్యత్యాసం

గుంటూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): మొబైల్ డిస్పెన్సింగ్ యూనిట్(ఎండీయూ) ఆపరేటర్ వ్యవస్థ ప్రతీ నెలా నాలుగు నుంచి ఐదు శాతం రేషన్ సరుకులను దారి మళ్లించేదన్న విషయం వెలుగులోకి వచ్చింది. ఎండీయూలను తొలగించి రేషన్ డీలర్ల ద్వారా తిరిగి సరుకుల పంపిణీ ప్రారంభించిన దృష్ట్యా ఈ నెల డిస్ట్రిబ్యూషన్ ఆదివారంతో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన పంపిణీ గణాంకాలను పరిశీలిస్తే పల్నాడు, బాపట్ల జిల్లాల్లో గతంలో ఎండీయూలు, ప్రస్తుతం డీలర్ల ద్వారా పంపిణీలో పెద్దగా వ్యత్యాసం కనిపించలేదు. గుంటూరులోనే దాదాపుగా ఐదు శాతం వరకు తక్కువగా కార్డుదారులకు సరుకుల పంపిణీ జరిగింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటే ఆ ఐదు శాతం ఎండీయూలు కార్డుదారుల వద్దకే వెళ్లి ఈ-పోస్ యంత్రాల్లో వేలిముద్రలు వేయించి సరుకులు పక్కదారి పట్టించినట్లు అనుమానాలు వ్యక్తమౌతున్నాయి. ఎండీయూల ద్వారా రేషన్ పంపిణీని వైసీపీ ప్రభుత్వం ప్రారంభించిందో ఆ నెల నుంచి గణనీయంగా పెరిగింది. గతంలో 87 నుంచి 88 శాతం మధ్య ఉండగాఎండీయూ వ్యవస్థ వచ్చిన తర్వాత ఒక్కసారిగా పంపిణీ శాతం 92 దాటిపోయింది. అదేమంటే తాము గడప గడపకు వెళ్లి సరుకులు ఇస్తున్నాం కాబట్టి అందరూ తీసుకొంటున్నారని బుకాయించేవారు. ఏ నెల చూసుకొన్నా గుంటూరులో ఇదే పరిస్థితి. ఇందుకు కారణం కార్డుదారులతో వేలిముద్రలు వేయించి బియ్యం కేజీకి లెక్కకట్టి నగదు చేతిలో పెట్టి ఆ బియ్యాన్ని నల్లబజారుకు తరలించి సొమ్ము చేసుకొనేవాళ్లని అర్థమవుతోంది. ఇప్పుడు రేషన్ డీలర్ల ద్వారా సరుకుల పంపిణీ జరుగుతుండటంతో బియ్యం అవసరం లేని వాళ్లు షాపులకు వెళ్లడం లేదు. ఈ కారణంగానే గుంటూరు జిల్లాలో పంపిణీ శాతం ఎండీయూ వ్యవస్థ అమల్లోకి రాక ముందు ఎంత శాతం ఉండేదో ఇప్పుడు కూడా అదే స్థితికి చేరుకున్నది. ఆదివారం మహా అయితే ఒక శాతం మించి సరుకులు తీసుకునే పరిస్థితి ఉండదు.

గత ఐదు నెలల్లో పంపిణీ శాతం ఇలా...

జిల్లా	కార్డుల సంఖ్య	ఫిబ్రవరి	మార్చి	ఏప్రిల్	మే	జూన్
గుంటూరు	589531	92.50	92.38	92.66	91.42	87.17
పల్నాడు	634893	88.08	86.39	86.21	85.98	85.87
బాపట్ల	476529	86.26	86.23	86.05	86.90	85.32

లక్ష్యం.. సాధించారు

- నీట్‌లో మెరిసిన గుంటూరు విద్యార్థులు
- పేదలకు మెరుగైన వైద్యం అందిస్తామంటున్న ర్యాంకర్లు

గుంటూరు(విద్య), జూన్ 14 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ కావడమే లక్ష్యంగా భావించారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం.. అధ్యాపకుల సహకారంతో నీట్‌లో మెరిశారు. లక్ష్యం కోసం అకుంఠిత దీక్షతో కృషి చేసి లక్షల మంది పోటీ పడిన నీట్ పరీక్షలో మెరుగైన ఫలితాలు సాధించారు. మే 4న నీట్ పరీక్ష జరగ్గా అందుకు సంబంధించిన ఫలితాలను ఎన్‌టీఏ శనివారం విడుదల చేసింది. ఈ పరీక్షలో గుంటూరుకు చెందిన పలువురు విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. వివిధ విభాగాల్లో ర్యాంకులు సాధించిన కొంతమంది విద్యార్థులు తమ లక్ష్యాలను ఆంధ్రజ్యోతికి తెలిపారు.

పేదలకు డాక్టర్‌గా సేవ చేస్తా



వైద్య విద్య పూర్తి చేసి పేదలకు సేవ చేస్తాను. ఢిల్లీ ఎయిమ్స్‌లో సీటు సాధించి వైద్య విద్య పూర్తి చేస్తాను. అనంతరం న్యూరాలజీలో స్పెషలైజేషన్ చేయాలనేది లక్ష్యం. గుంటూరులోని భారత్‌పేటలో ఉంటాం. తల్లి విజయ స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గణిత అధ్యాపకురాలు. తండ్రి భానుప్రకాశ్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడు.

- విక్రాంత్, 9వ ర్యాంకు(ఎస్సీ విభాగం)

రైతు కుమార్తె డాక్టర్



గుంటూరులోని దేవాపురంలో ఉంటాం. తండ్రి కృష్ణారెడ్డి రైతు. తల్లి సునీత గృహిణి. చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులు డాక్టర్ కావాలని తనను ప్రోత్సహించారు. ర్యాంకు సాధనలో అధ్యాపకుల శిక్షణ ఎంతో ఉపయోగపడింది. పేదలకు సేవలు అందిస్తాను.

- నాగిరెడ్డి మనస్విని, 49వ ర్యాంకు(ఈడబ్ల్యూఎస్)

జిప్మర్‌లో సీటే లక్ష్యం



జిప్మర్‌లో ఎంబీబీఎస్ పూర్తి చేయడమే లక్ష్యం. నీట్ పరీక్ష కోసం తల్లిదండ్రులు రెబా విద్య, రత్నాకర్ చేసిన కృషి మరువలేను. విదేశాల్లో ఉండే తల్లిదండ్రులు ఎన్నో త్యాగాలు చేసి తమ చదువు కోసం గుంటూరు వచ్చారు. వైద్య విద్య తర్వాత పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తాను.

- ఎస్పీ జడ్సన్, 108వ ర్యాంకు (ఎస్సీ విభాగం)

ఢిల్లీ ఎయిమ్స్‌లో చదవాలి



జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఢిల్లీ ఎయిమ్స్‌లో వైద్య విద్య పూర్తి చేస్తాను. ప్రకాశం జిల్లా యర్ర గొండపాలెం మాది. అయితే గుంటూరులో విద్యను అభ్యసించా. తల్లి తిరుపతీబాయ్ గృహిణి. తండ్రి ఏసానాయక్ గ్రామంలోనే ఉపాధ్యాయుడిగా పని చేస్తారు. ఎంబీబీఎస్ తర్వాత న్యూరో సర్జన్‌గా గ్రామీణ పేదలకు వైద్యం అందిస్తాను.

- ఆర్ తరుణ్‌కుమార్, 51వ ర్యాంకు (ఎస్టీ విభాగం)

చినతురకపాలెం విద్యార్థిని ప్రతిభ



నరసరావుపేట టౌన్ : నీట్ ఫలితాలలో నరసరావు పేట మండలం చినతురకపాలేనికి చెందిన షేక్ నసీమా ఈడబ్ల్యూఎస్ కేటరిగిలో 80వ ర్యాంకు సాధించింది. 720 మార్కులకు 603 మార్కులు సాధించింది. నరసరావుపేటలో పదో తరగతి వరకు ఇంటర్ గుంటూరులో చదివింది. తల్లిదండ్రులు షేక్ నబిసకినా, మహబూబ్‌సుభాని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లుగా పని చేస్తారు.

గుడికెళ్లే.. వృద్ధురాళ్లే టార్గెట్

- వరుస చైన్‌స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నేరస్థుడి అరెస్టు
- రూ.30లక్షల విలువైన బంగారు ఆభరణాలు స్వాధీనం

7

www.kimshospitals.com

KIMS HOSPITALS

క్యాన్సర్ కు సమగ్ర చికిత్స

KIMS HOSPITALS - ONGOLE

Welcomes

Surgical Oncology

Highly Experienced Cancer Surgeon

డా॥ నారు రమణా రెడ్డి

Chief Surgical Oncologist

MBBS, MS (General Saurgery), Mch (Surgical Oncology)

Medical Oncology

డా॥ ముత్తులూరి హేమంత్

MBBS, MD, DM (Medical Oncology)

Consultant- Medical Oncology

Radiation Oncology

డా॥ ముత్తుల్‌రు హరికాంత్

MBBS, DNB (Radiation Oncology)

Consultant- Radiation Oncology

Elekta VERSA HD | Digital PET CT | Brachytherapy | Digital Mammography

Equipped with State-of-the-Art Technology

ఇప్పుడు మన కిమ్స్ హాస్పిటల్, ఒంగోలు నందు OP సేవలు

ఉ॥ 9.00 నుండి సా॥ 6.00 గం॥ల వరకు

యాక్సిడెంట్ / ఎమర్జెన్సీ కేసులు 24గం॥ చూడబడును.

NH-5, మార్కెట్ యార్డ్ వెనుక, ఒంగోలు.

ఫోన్: 08592-667788, 888 666 7917

ఖరీఫ్‌కి ఆక్వాటెక్ పనులు పూర్తి

రేపల్లె, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌కి ఆక్వాటెక్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు చేపడుతున్నట్లు కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ చైర్మన్ పంతాని మురళీధరరావు తెలిపారు. భట్టిప్రోలు మెయిన్‌కెనాల్‌పై రూ.10 కోట్లతో నిర్మిస్తున్న ఆక్వాటెక్ పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఖరీఫ్‌కి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులను పూర్తి చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ఆక్వాటెక్‌పనులు పూర్తయితే చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల పరిధిలోని 30 వేల ఎకరాలకు సాగునీరు పూర్తిస్థాయిలో అందుతుందని తెలిపారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పూర్తిస్థాయిలో పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు.



ఆక్వాటెక్ పనులను పరిశీలిస్తున్న మురళీధరరావు, శివప్రసాద్



కేర్ నాచరోపతి మెడికల్ వైద్యకళాశాల, కేర్ విద్యార్థులతో కలిసి కలెక్టర్ ఆసనాలు



యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

- యోగాంధ్రలో కలెక్టర్ వెంకటమురళి

పిట్టలవానిపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): జీవితంలో యోగాను ఒక భాగం చేసుకోవాలని, దానితో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని కలెక్టర్ వెంకటమురళి తెలిపారు. శనివారం డీఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ ఆధ్వర్యంలో పిట్టలవానిపాలెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో యోగాంధ్ర జరిగింది. పిట్టలవానిపాలెంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ఐలెండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కేర్ నాచరోపతి మెడికల్ వైద్యకళాశాల, కేర్ విద్యాసంస్థల విద్యార్థులతో కలిసి కలెక్టర్, డీఎంహెచ్‌వో తదితరులు ఆసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక సమతుల్యత లేని సమాజానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. విధుల నిర్వహణలో ప్రతీ ఒక్కరూ ఒత్తిళ్ల కారణంగా ఇబ్బందులు పడుతున్నారని, మానసిక ఒత్తిడి నుంచి యోగా విముక్తి చేస్తుందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం రోజున సూర్యలంకలో 10 వేల మందితో యోగాంధ్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో యోగాసనాలలో కేర్ నాచరోపతి మెడికల్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జయలక్ష్మి, మహిళా శిశు సంక్షేమశాఖ పీడీ రాధామాధవి, పశు సంవర్థకశాఖాధికారి డాక్టర్ వేణుగోపాలరావు, ఎక్సైజ్‌శాఖ పర్యవేక్షకులు వెంకటేశ్వర్లు, తహసీల్దార్ వెంకటేశ్వరరావు, ఇన్‌చార్జి ఎం పీడీవో ఏలీషాబాబు, సూపరింటెండెంట్ డి.మధుసూదనరెడ్డి, చంద్రిక, దివ్యశ్రీతో పాటు ఎం.వెంకటశివకుమార్, మాజీ ఎంపీపీ వెంకటసులోచన నారాయణ, టీడీపీనాయకులు వెంకటపతిరాజు, సయ్యద్ నిజాం పాల్గొన్నారు.

ARE U GUYS...

Interested to work in Challenging Environment ?

Can U have the ability to turn Obstacles into Opportunities ?

Then, Here is the right Opportunity for your Bright Future..

ANDHRA JYOTHY requires

AD OFFICER

to Promote Advertisements to its daily

* Males Only

Work Location : Bapatla

Qualification : Minimum Degree.

Salary : Negotiable for right candidate

If you have the confidence ? Fresh candidates also Preferred.

Candidates who are having the above Qualification and willing to associate with the Pioneer organization in Media sector can contact us

THE BRANCH MANAGER

ఆంధ్రజ్యోతి

Raghu Mansion Complex, 2nd Floor, 4/1 Brodipet,Guntur – 522 002

Send your CV: bm.gnt@andhrajyothy.com

ఆంధ్రజ్యోతి
చిత్రజ్యోతి
SINCE 1965
గుంటూరు ● ఆదివారం 15 జూన్ 2025

రేవంత్ అన్నా... తగ్గేదేలే

సంధ్య థియేటర్ ఘటన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి, అల్లు అర్జున్ ఒకే వేదికను పంచుకోవడం ఇదే తొలిసారి కావడం, వారిద్దరి కలయిక ఎలా ఉండబోతోందో అనే ఆసక్తిని పెంచింది. అల్లు అర్జున్‌ను రేవంత్‌రెడ్డి ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. 'పుష్ప 2' చిత్రానికి గాను ఉత్తమనటుడు పురస్కారాన్ని రేవంత్‌రెడ్డి నుంచి అందుకున్నారు అల్లు అర్జున్. వ్యాఖ్యాతలు ఆయన్ను వేదికపై మాట్లాడాలని కోరడంతో అల్లు అర్జున్ మైక్ అందుకున్నారు. ముందుగా తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్‌రెడ్డి అన్న అంటూ ముఖ్యమంత్రిని సంబోధించారు. 'సినిమా ఫంక్షన్ కాబట్టి సరదాగా ఒక డైలాగ్ చెప్పొచ్చా అన్నా' అంటూ రేవంత్‌రెడ్డిని అనుమతి అడగడం, ఆయన నవ్వుతూ అనుమతిస్తున్నట్లు చేతిని ఊపడంతో 'పుష్ప 2'లోని డైలాగ్‌ను అల్లు అర్జున్ చెప్పారు.





పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు
మణిరత్నం



బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు
సుకుమార్



నాగిరెడ్డి - చక్రపాణి అవార్డు
అట్లూరి పూర్ణచంద్రరావు



కాంతారావు ఫిల్మ్ అవార్డు
విజయ్ దేవరకొండ



రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు
యండమూరి వీరేంద్రనాథ్

"60 ఏళ్ల కిందట కాంగ్రెస్ ప్రభుత్వం నంది అవార్డులను ప్రవేశపెట్టింది. 14 ఏళ్ల కిందట ఆగిపోయిన ఈ కార్యక్రమాన్ని మళ్లీ కొనసాగించాలని నేడు నిర్ణయించుకున్నాం. తెలంగాణ గద్దర్ ఫిలిం అవార్డులను ప్రకటించాం. ప్రభుత్వాన్ని నడిపేటప్పుడు కొన్ని నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ... మిమ్మల్ని అభిమానంగా చూసుకుంటుంది."

- రేవంత్ రెడ్డి, సీఎం



ఉత్తమ చిత్రం బాహుబలి 2
రాజమౌళి, ప్రసాద్ దేవినేని

కన్నుల పండుగగా గద్దర్ అవార్డుల వేడుక



'గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ 2024' ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం హైదరాబాద్‌లోని హైటెక్స్‌లో ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా 2024 ఏడాదికి గాను తెలుగు చలనచిత్రాలకు చెందిన వివిధ కేటగిరీల్లో విజేతలతో పాటు 2014-2023 వరకు ఉత్తమ ప్రథమ, ద్వితీయ, తృతీయ చలనచిత్రాలకు, ఉత్తమ నటీనటులు, దర్శక నిర్మాతలకు సైతం ఈ పురస్కారాలను అందించారు. 14 ఏళ్ల తర్వాత తెలంగాణ ప్రభుత్వం తెలుగు సినిమాకు ప్రాంతీయ అవార్డులు ఇచ్చింది ఈ కార్యక్రమానికి యావత్ చిత్ర పరిశ్రమ కదిలొచ్చింది. తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ (టీజీఎఫ్‌డీసీ) చైర్మన్ దిల్ రాజు, ఎండీ ఎస్. హరీష్ ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షించారు. రెడ్‌కార్పెట్‌పై సినీ ప్రముఖులు సందడి చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే అవార్డ్ ఫంక్షన్‌కు సంబంధించిన సావనీర్‌ను వారిద్దరూ ఆవిష్కరించారు. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్ మెమెంటోను రూపొందించిన రమావత్ నాగుల నాయక్‌ను, జ్యూరీ చైర్మన్ మురళీమోహన్, చైర్‌పర్సన్ జయసుధ, సభ్యులు కే దశరథ్, డీవీకేరాజు, ఊహ తదితరులను జ్ఞాపికలతో సత్కరించారు. ఈ సందర్భంగా సంగీత దర్శకుడు ఎస్. తమన్, ఎం.ఎం కీరవాణి, గాయకులు రామ్ మిరియాల, మంగ్లీ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గద్దర్‌ను గుర్తు చేసుకుంటూ మంగ్లీ 'పొడుస్తున్న పొద్దుమీద, బండెనక బండికట్టి' పాటలు ఆలపించారు. పాతతరం కథానాయికలు జయప్రద, జయసుధ, సుహాసిని, ఒకేఫ్రేమ్‌లో కనిపించి అలరించారు. భీమ్స్ సిసిరోలియో తల్లితో పాటు కలసి పురస్కారం అందుకున్నారు. ఆ సందర్భంలో ఆయన తల్లిని ముద్దాడిన దృశ్యం మనసుకు హత్తుకుంది. ముందుగా వ్యక్తిగత అవార్డ్ విభాగం ప్రధానంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఈ పురస్కారాలను అందజేశారు. తర్వాత రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా తొలిపురస్కారాన్ని 'రజాకార్' చిత్రానికి గాను ఉత్తమ నిర్మాతగా గూడూరు నారాయణరెడ్డి, దర్శకుడు యాట సత్యనారాయణకు అందజేశారు. ఉత్తమ ప్రజాదరణ చిత్రం కేటగిరిలో 'ఆయ్' చిత్రానికి గాను బన్నీ వాసు తరఫున అల్లు అరవింద్ పురస్కారం అందుకున్నారు.

శుభ పరిణామం

14 ఏళ్ల తర్వాత ఈ రోజు తెలుగు సినిమా అవార్డ్స్ వేడుకను నిర్వహించుకోవడం శుభ పరిణామం. 2014 జూన్ 2న తెలంగాణ ఆవిర్భవించినప్పటి నుంచి జ్యూరీ ఎంపిక చేసిన చిత్రాలకు అవార్డ్స్ ఇవ్వడం సంతోషకరం. తెలంగాణ గద్దర్ ఫిల్మ్ అవార్డ్స్ ఈ రోజు ఇంత వైభవంగా నిర్వహించుకోవడానికి కారణమైన తెలంగాణ సీఎం ఎ. రేవంత్‌రెడ్డి గారికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి ధన్యవాదాలు.

- దిల్‌రాజు

నా కుటుంబం తరఫున ధన్యవాదాలు

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డ్‌ను సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నందమూరి బాలకృష్ణ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'తెలంగాణ ప్రభుత్వం బ్రహ్మాండమైన ఉత్సవాన్ని జరుపుతోంది. గద్దరన్న తెలంగాణ ముద్దుబిడ్డ. ఆయన పేరును చిరస్థాయిగా నిలబెట్టేలా ఈ అవార్డ్‌లు ఇవ్వడం గొప్ప విషయం. అందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు. 1996లో ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డ్ ఇవ్వడం మొదలైంది. మధ్యలో ఆగిపోయింది. మళ్లీ పదేళ్ల తర్వాత తిరిగి ఎన్టీఆర్ అవార్డ్‌ను ఇస్తున్నందుకు నా కుటుంబం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ అవార్డ్‌కు తొలి గ్రహీతగా ఎంపికవ్వడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఈ పురస్కారంతో పాటు ఇచ్చే నగదు బహుమతిని బసవతారకం ఇండో అమెరికన్ కేన్సర్ హాస్పిటల్ రీసెర్చి ఇనిస్టిట్యూట్‌కు రేవంత్ అన్న ఇచ్చినట్లు భావిస్తున్నాను' అని చెప్పారు.

నా బాధ్యతను పెంచింది

సినిమా పరిశ్రమను ఒకతాటిపైకి తెచ్చి గద్దరన్న పేరుతో అవార్డులు ఇవ్వడం ఆనందంగా ఉంది. కాంతారావు గారి పేరు మీద ఇచ్చే అవార్డ్‌ను స్వీకరిస్తున్న తొలి నటుడిగా నా బాధ్యతను మరింత పెంచింది. రేవంత్‌రెడ్డి గారికి ధన్యవాదాలు.

విజయ్ దేవరకొండ



బాలనటులు -అరుణ్‌దేవ్, హారిక (35 చిన్న కథ కాదు)



ఉత్తమ చిత్రం ఉప్పెన
నవీన్ యెర్నేని, వై. రవిశంకర్



దర్శకుడు వేణు - బలగం



అడివి శేష్ - మేజర్



జ్యూరీ చైర్మన్ మురళీమోహన్



జ్యూరీ చైర్‌పర్సన్ జయసుధ



కీరవాణి, చంద్రబోస్‌కు సత్కారం



దర్శకుడు యదువంశీ (కమిటీ కుర్రోళ్లు)

2024లో ఉత్తమ చిత్రాలు



మొదటి ఉత్తమ చిత్రం: కల్కి 2898 ఏడీ - దర్శక నిర్మాతలు చలసాని అశ్వనీదత్, నాగ్ అశ్విన్



రెండో ఉత్తమ చిత్రం పొట్టేల్ - నిర్మాత ఎస్ కుమార్



మూడో ఉత్తమ చిత్రం లక్కీ భాస్కర్ - దర్శకనిర్మాత వెంకీ అట్లూరి, నాగవంశీ



రజాకార్ (బెస్ట్ పిక్చర్ ఆన్ హిస్టరీ)
నిర్మాత గూడూరు నారాయణ రెడ్డి, డైరెక్టర్ సత్యనారాయణ



ఫరియా అబ్దుల్లా (మత్తు వదలరా-2)



దర్శకులు- సుజిత్, సందీప్ ('క')





ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

రేపల్లె, జూన్ 14(ఆంధ్రజ్యోతి): మరమ్మతులు చేపడుతూ.. గేర్‌లో ఉన్న ట్రాక్టర్‌ను ఒక్కసారిగా స్టార్ట్ చేయడంతో వెనుక చక్రం కింద పడి నల్లూరు రమేష్ బాబు(45) అనే వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ రాజశేఖర్ వివరాల మేరకు.. నల్లూరు గ్రామంలో గ్రామస్తుడు రమేష్‌బాబు ట్రాక్టర్ మరమ్మతులు చేప డుతుండగా.. ఈ ప్రమాదం చోటు చేసుకుంది. మృతుని భార్య వాణి ఫిర్యాదు మేరకు.. కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పోస్టు మార్టం అనంతరం బంధువులకు మృతదేహాన్ని అప్పగించారు.

మంత్రి లోకేశ్‌పై విమర్శలు సహించేది లేదు

● శిల్పారామం చైర్‌పర్సన్ మంజులారెడ్డి



రెంటచింతల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకం నిధులు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ జేబులోకి వెళ్లాయని వైసీపీ నేతలు కారుకూతలు కూయడం సమంజసం కాదని శిల్పారామం చైర్‌పర్సన్ చేర్రెడ్డి మంజులారెడ్డి మండిపడ్డారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. విద్య విలువ తెలిసిన నేత మంత్రి నారా లోకేశ్ అని, విద్యకు ప్రాధాన్యతనిచ్చింది ఎన్డీఏ ప్రభుత్వమని ఆమె పేర్కొన్నారు. కారు కూతలు కూస్తే ప్రజలు మెప్పు పొందుతారనేది ఒట్టి భ్రమ అన్నారు. ప్రస్తుతం ప్రతి తల్లి కంటి వెంట ఆనంద భాష్పాలు రాలుతున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ పథకాన్ని కుటుంబంలో ఒకరికే వర్తింపజేస్తే.. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంత మంది ఉన్నా తల్లికి వందనం వర్తింపజేయడం హర్షణీయమన్నారు. ఆర్యవైశ్య నేత కొత్తా ఆంజనేయులు ఉన్నారు.

JOB NOTIFICATION

VSR & NVR COLLEGE

NVR COLLEGE OF ENGINEERING & TECHNOLOGY

TENALI, GUNTUR DIST, Ph : 9885755572

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS

STAFF FOR DEGREE COLLEGE	STAFF FOR ENGINEERING COLLEGE
PRINCIPAL	CSE, ECE, MBA,
MATHS	COMPUTER OPERATER,
COMMERCE	RECORD ASSISTANT
CHEMISTRY	WARDEN (BOYS & GIRLS)
COMPUTERS	DRIVER FOR CAR
LIBRARIAN ❖ PD	FLOOR INCHARGE
RECORD ASSISTANT	

Please send your resume

mail ID : office@nannapaneni.in

SD/- SECRETARY & CORRESPONDENT

అరంగేట్రం అద్భుతం

- అమెరికాలో కూచిపూడి నేర్చి..
- గుంటూరులో డాక్టర్ అపర్ణ నృత్య ప్రవేశం
- జీజీహెచ్ వైద్యకళాశాల 'జింకానా'లో తొలి ప్రదర్శన



గుంటూరు మెడికల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): ఎప్పుడూ లబ్‌డబ్ అనే హృదయ ధ్వనులే వినిపించే గుంటూరు వైద్య కళాశాల జింకా నా ఆడిటోరియం శనివారం నాట్య మంజీర ధ్వనితో.. మువ్వల సందడి చేసింది. అమెరికాలో నివసిస్తూ భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను, శాస్త్రీయ నృత్యరీతులను పరిరక్షించే దిశగా కృషి చేస్తున్న కూచిపూడి నాట్య కళాకారిణి డాక్టర్ అపర్ణ కంభంపాటి నృత్య రంగప్రవేశం శనివారం జింకానా ఆడిటోరియంలో వైభవంగా జరిగింది. తన తొమ్మిదవ ఏట నుం చే నృత్య శిక్షణ ప్రారంభించిన ఆమె, హోస్టన్ నగరంలోని వేదాంతం కళాక్షేత్రం వ్యవస్థాపకులు వేదాంతం రాఘవ దగ్గర శిష్యరికం చే శారు. కూచిపూడి నృత్యంలో 17 ఏళ్ల పాటు అభ్యాసం చేశారు. ఆమె త న తొలి నృత్య ప్రదర్శన గుంటూరులో ఇవ్వడం విశేషం. పుర ప్రముఖులు, సంగీత, సాహిత్య నిపుణుల సమక్షంలో డాక్టర్ అపర్ణ కూచిపూడి నాట్య ప్రదర్శనతో రంగప్రవేశం చేశారు. నర్తన శైలితో అందరినీ ఆక ట్టుకున్నారు. అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడిన కంభంపాటి మహదేవ్, వరలక్ష్మి దం పతుల కుమార్తె అపర్ణకు నగరానికి చెందిన ప్ర ముఖ వైద్యులు పీవీ హనుమంతరావు మేనమామ. టెక్సాస్ యూనిర్శిటీ నుంచి బయోకెమిస్ట్రీలో బ్యాచులర్ డిగ్రీ, డల్లాస్‌లోని యూటీ సౌత్ వెస్టర్న్ మెడికల్ స్కూల్ నుంచి మెడిసిన్ డాక్టరేట్ (ఎండీ) పొందిన అపర్ణ చదువులోనూ ప్రతిభావంతురాలు. సంస్కృత విశ్వ విద్యాలయం ఆచార్యులు కె. విశ్వనాథశర్మ, హరికథా గాయకులు డాక్టర్ ముప్పవ రపు సింహాచల శాస్త్రి తదితరులు అపర్ణను ఆశీర్వదించారు. తొలుత దీపారాధన, ప్రార్థనతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విఘ్నాధిపతి వినాయకుడి కీర్తనతో నృత్యం ప్రారంభించారు. డీఎస్ఏ శాస్త్రి, కొలమ నూరు రాజగోపాలచారి, రామరాజు దివాకర్, ఉల్లి మురళీ, కొండా శశిధర్, జయకుమారు ఆచార్య గాత్ర, వాద్య సహకారం అందించారు.



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విశ్వనాథ శర్మ, సింహాచల శాస్త్రి తదితరులు

విద్యుత్ ప్రైవేటీకరణకు స్మార్ట్ మీటర్లు వారధి

గుంటూరు(తూర్పు), జూన్ 14(ఆంధ్రజ్యోతి): విద్యుత్ రంగం ప్రైవేటీకరణకు విద్యుత్ ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్లు వారధి అని ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ కోశాధికారి ఎస్. రాజేంద్రన్ పేర్కొన్నారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (యూఈఈయూ) రాష్ట్ర 11వ మహా సభలు గుంటూరులోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో శనివారం ప్రారంభమయ్యాయి. యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు డి.సూరిబాబు అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో రాజేంద్రన్ మాట్లాడుతూ విద్యుత్ రంగంపై కేంద్రం పెత్తనం పెరిగిందని, రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ, ప్రైవేటీకరణ విధానాలు అనుసరిస్తోందన్నారు. ప్రైవేటు సంస్థల వద్ద విద్యుత్ కొనుగోలు చేయాలని తెస్తున్న ఒత్తిడి ఫలితంగా.. అధిక ధరకు కొనుగోలు చేసిన రాష్ట్రాలు అప్పులపాలవుతున్నాయని తెలిపారు. తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎన్.స్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.సుదర్శన్‌రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏవీ నాగేశ్వరరావు, సీహెచ్ నర్సింగరావు, యునైటెడ్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరి ముజఫర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రన్, పాల్గొన్న సీఐటీయూ నాయకులు

సూపర్ సిక్స్ అమలు.. వైసీపీకి చెంపపెట్టు

● మంత్రి నాదెండ్ల మనోహర్



తెనాలి, జూన్14(ఆంధ్రజ్యోతి): రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా సూపర్ సిక్స్ పథకాలు ఒక్కొక్కటిగా కూటమి ప్రభుత్వం అమలు చేయడం వైసీపీకి చెంపపెట్టుగా మిగిలిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శనివారం తెనాలి క్యాంపు కార్యాలయంలో మంత్రి మనోహర్ విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వానికి పట్టంగట్టిన ప్రజల్లో సూపర్ సిక్స్ అమలుతో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ఈ పథకాలు అమలు చేయలేరన్న వైసీపీకి ఇప్పుడు వణుకు పుడుతోందన్నారు. పేద మహిళలు కూడా గ్యాస్ పొయ్యితో వంట చేసుకునేలా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందిస్తున్నామన్నారు. తల్లికి వందనం పేరుతో బిడ్డల చదువుకయ్యే ఖర్చును ప్రభుత్వమే బరించేలా పథకాన్ని రూపొందించి పారదర్శకంగా అమలు చేస్తున్నామని, ఇందుకు రాష్ట్రంలో 67.37లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,191 కోట్లు జమ చేశామని చెప్పారు. విద్యాలయాల్లో మంచి చదువుతో పాటు పౌష్టికాహారం అందించేలా సన్న బియ్యంతో ఆహారం అందిస్తున్నామని, మంత్రి లోకేశ్ పిల్లలకు అందించే పుస్తకాలు, బ్యాగులు సైతం నాణ్యతా ప్రమాణాలతో కూడినవని మంత్రి మనోహర్ వివరించారు. గతంలో వైసీపీ ప్రభుత్వం అమ్మఒడి పేరుతో ఒక్క బిడ్డకే సాయం అని చెప్పి వాటిని కూడా పారదర్శకంగా అందించక లేకపోయిందని విమర్శించారు. బటన్ నొక్కి డబ్బులు జమవుతున్నాయంటూ ఆనాడు వైసీపీ ఆర్భాటపు సభలు పెట్టడం తప్ప ప్రజలకు చేసిన మంచి లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఎక్కడా కూడా హడావిడి చేయకుండా కూటమి ప్రభుత్వం మంచి వాతావరణంతో సూపర్ సిక్స్ అమలు చేస్తూ నేడు తల్లుల ఖాతాలో నగదు జమచేసి మంచి ప్రభుత్వాన్ని ఎన్నుకున్నామన్న సంతృప్తిని కలిగించిందని మనోహర్ పేర్కొన్నారు.

వైసీపీ విమర్శలు దివాళా కోరుతనానికి నిదర్శం

● ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



వినుకొండ, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): తల్లికి వందనం పథకంపై వైసీపీ విమర్శలు వారి రాజకీయ దివాళాకోరుతనానికి నిదర్శనమని.. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు మండిపడ్డారు.ఒక్క రోజులో 67.27 లక్షల మంది లబ్ధిదారుల ఖాతాల్లో రూ.10.091 కోట్లు జమచేయడం దేశ చరిత్రలోనే ఒక రికార్డు అని హ ర్షం వ్యక్తం చేశారు. ఇంత పెద్దఎత్తున, పారదర్శకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకంపై వైసీపీ నేతలు, జగన్ విమర్శలు ఆశ్చ ర్యాన్ని కలిగిస్తున్నాయని శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. తల్లికి వందనం అర్హతా ప్రమాణాలు గతంలో వైసీపీ ప్రభుత్వం నిర్దేశిం చినవే అని, కూటమి ప్రభుత్వం లబ్ధిదారుల సంఖ్యను గణనీయంగా పెంచిందన్నారు.

నైపుణ్యవంతులుగా 'కిట్స్' విద్యార్థులు

● కృష్ణా వర్సిటీ వీసీ డాక్టర్ రామ్ జీ కోన



ఇంజనీరింగ్ పట్ట భద్రులకు పట్టాలు పంపిణీ చేస్తున్న వైస్ చాన్స్‌లర్ రామ్ జీ కోన

వట్టిచెరుకూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులను నైపుణ్య వంతులుగా తీర్చిదిద్దుతూ.. క్రమశిక్షణకు కిట్స్ కళాశాల అత్యంత ప్రాధాన్యమిస్తోందని కృష్ణా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ రామ్‌జీ కోన పేర్కొన్నారు. వింజనంపాడులోని కిట్స్ కళాశాలలో శనివారం స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా డాక్టర్ రామ్ జీ కోన, జేఎన్‌టీయూకే నరసరావుపేట ప్రొఫెసర్ డాక్టర్ కె.శోభన్‌బాబు పాల్గొన్నారు. కళాశాల చైర్మన్ డాక్టర్ కోయ సుబ్బారావు అధ్యక్షత వహించారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ కె.హరిబాబు పట్టభద్రులైన విద్యార్థులతో తమ విధులు సక్రమంగా నిర్వహిస్తూ..ఆదర్శ ప్రాయంగా నిలుస్తామని ప్రమాణం చేయించారు. 2021 - 2025 విద్యా సంవత్సరం పూర్తి చేసుకున్న ఇంజనీరింగ్ పట్ట భద్రులకు రామ్‌జీ కోన, శోభన్ బాబు, చైర్మన్ కోయ సుబ్బారావు, సెక్రటరి కోయ శేఖర్ పట్టాలు ప్రదానం చేశారు.

18న జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలి పర్యటన

గుంటూరు(తూర్పు),జూన్ 14(ఆంధ్రజ్యోతి): జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలు డాక్టర్ అర్చన మజుందార్ ఈ నెల 18న జిల్లాలో పర్యటించనున్నారు. ముందు రోజు గుంటూరులోని ఆర్అండ్‌బీ అతి థి గృహంలో బస చేస్తారు. అనంతరం డివిజన్ పరిధిలోని ప్రజల నుంచి ఫిర్యాదులు, వినతులను స్వీకరిస్తారు. నగరంలోని మహిళా వసతి గృహాలను సందర్శించి, మహిళా లబ్ధిదారులు, జిల్లా యంత్రాంగంతో సమావేశం నిర్వహిస్తారు. 19న విజయవాడ నుంచి తిరుపతికి వెళ్తారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.15 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	106, 114, 125
చికెన్ విత్ స్కిన్(కిలో)	204.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	214.00

గుడికెళ్లే వృద్ధురాళ్లే టార్గెట్

గుంటూరు, జూన్ 14(ఆంధ్రజ్యోతి): ఒంటరిగా వెళ్లే వృద్ధ మహిళలే లక్ష్యంగా వరుస చైన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న నిందితుడిని సీసీఎస్ పోలీసులు అరెస్టు చేశారు. పొన్నూరు రోడ్డులోని ఆనందపేట ఒకటో లైన్‌కు చెందిన షేక్ అమీర్ బాషా అలియాస్ జౌహరీని అరెస్ట్ చేసి, అతని నుంచి రూ.30 లక్షలు విలువైన 300 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించిన ఎస్పీ సతీష్ కుమార్ వివరాలు వెల్లడించారు. పాత నేరస్థుడు, కార్పెంటర్ అయిన



వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సతీష్ కుమార్

అమీర్ బాషాపై ఒక హత్య, 22 చైన్ స్నాచింగ్స్, చోరీ కేసులున్నాయని వెల్లడించారు. పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన స్నాచింగ్ కేసు ఛేదనలో సీసీఎస్ అదనపు ఎస్పీ కె.సుప్రజ అమీర్ బాషా నిందితుడిగా గుర్తించినట్లు తెలిపారు. నిందితుడు పక్కా పథకం ప్రకారం, రెక్కీ వేసి గురువారం సాయిబాబా ఆలయానికి వెళ్లే వృద్ధ మహిళే టార్గెట్‌గా అది కూడా మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల మధ్య తాను ఎంచుకున్న ప్రాంతంలో చైన్ స్నాచింగ్‌లకు పాల్పడే వాడని చెప్పారు. గతేడాది సెప్టెంబర్ 22 నుంచి మార్చి 28 వరకు కొత్తపేట, పాత గుంటూరు, లాలాపేట, అరండల్ పేట, పట్టాభిపురం, నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏడు చైన్ స్నాచింగ్‌లకు పాల్పడ్డాని వివరించారు. 2016లో బాషాపై సస్పెక్టెడ్ షీటు తెరవడంతో.. విరామ మిచ్చి గతేడాది నుంచి నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. పదేళ్లుగా చోరీ సొత్తు కొనుగోలు చేస్తున్న వారందరికీ త్వరలోనే నోటీసులు ఇవ్వనున్నట్లు చెప్పారు. నిందితుడు అమీర్ భాషను అరెస్టు చేసిన సీసీఎస్ అధికారులు, సిబ్బందికి ఎస్పీ సతీష్ కుమార్ రివార్డులు ప్రకటించారు.


ఐఐఆర్‌ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఎస్ఆర్ఎం ఫస్ట్



మంగళగిరిలోని ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ

మంగళగిరి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): దేశంలోని ఉన్నత విద్యా సంస్థలు ప్రతిష్టాత్మకంగా భావించే ఇండియన్ ఇనిస్టిట్యూషనల్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్ (ఐఐఆర్ఎఫ్)-2025లో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ అగ్రస్థానంలో నిలిచింది. న్యూ ఏజ్ ఎమర్జింగ్ యూనివర్సిటీ కేటగిరిలో ప్రథమ స్థానాన్ని సొంతం చేసుకుంది. బోధన, పరిశోధన, పరిశ్రమల ఏకీకరణ, ప్లేస్‌మెంట్స్‌లో ప్రగతి, భవిష్యత్తు దిశానిర్దేశం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఐఐఆర్ఎఫ్ దేశంలోని యూనివర్సిటీలు, పరిశోధన సంస్థలు, ఉన్నత విద్యా సంస్థలకు ఏటా వివిధ కేటగిరిల్లో ర్యాంకులను ప్రకటిస్తుంది. ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి జాతీయ సౌత్ జోన్ రాష్ట్ర స్థాయిలో మొదటి ర్యాంకును కేటాయించింది. బెస్ట్ న్యూ ఏజ్ ఎమర్జింగ్ యూనివర్సిటీగా ఏపీ ఎస్ఆర్ఎం జాబితాలో పొందుపర్చింది.

నీట్ ఫలితాల్లో 'శ్రీ చైతన్య' ప్రభంజనం



విద్యార్థులతో డీన్స్ కిశోర్‌కుమార్, చంద్రశేఖర్ తదితరులు

గుంటూరు విద్య, జూన్ 14 (ఆంధ్రజ్యోతి): నీట్ ఫలితాల్లో శ్రీ చైతన్య విద్యార్థులు 5 వేల లోపు 41 మంది, పదివేలలోపు 83 మంది ర్యాంకులు సాధించారని ఏజీఎం ఈమని దుర్గా ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అరవింద్ 13, జె. శ్రీకీర్తన 109, ఎం.రోహన్ 133, ఎస్కే నిహాల్ పర్వీజ్ 180, జి.లక్ష్మీదివ్యశ్రీ 187, సీహెచ్ రేవతి రెడ్డి 296, కె.శ్రీ వెన్నెల 847, లిడ్యా జాస్మిన్ 976 ర్యాంకులు సాధించారన్నారు. గుంటూరు జోన్ నుంచి 195 మంది విద్యార్థులు మెడికల్ సీట్లు సాధిస్తారన్నారు. విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ, డీన్స్ కిశోర్ కుమార్, చంద్రశేఖర్, క్రిష్ణ, అసోసియేట్ డీన్ హరిబాబు, ఏజీఎం ఎల్‌టీసీ శ్రీనివాస్ అభినందించారు.

ప్రకటన

నా క్లయింట్స్ అయినటువంటి లేటు యంపరాల వెంకటేశ్వరరావు గారి కుమారుడు యంపరాల వెంకట్రావు, వీరి కుమారులు అయినటువంటి యంపరాల బుచ్చయ్య చౌదరి మరియు యంపరాల శ్రీకాంత్ గార్ల వలన సంజాయిషి పొంది ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయుచున్నది.

లేటు యంపరాల వెంకటేశ్వరరావు గారు ఈ ప్రకటన షెడ్యూలు దాఖల ఆస్తికి పూర్తి హక్కుదారులు అయి వున్నారు. సదరు ఆస్తిని జీవిత కాలంలో అనగా 07-01-2019వ తారీఖున వారి మనుమలు అయిన యంపరాల బుచ్చయ్య చౌదరి గారు, యంపరాల శ్రీకాంత్ గారి పేరు మీద రెండు సెట్లు డాక్యుమెంట్ దస్తావేజులు వ్రాయించి అమరావతి సబ్ రిజిస్ట్రార్ గారి ఆఫీసులో దస్తావేజులు వ్రాయించి రిజిస్టర్ చేసి యున్నారు. దరిమిలా యంపరాల బుచ్చయ్య చౌదరి గారి పేరుతో 0.65 సెంట్లు మరియు యంపరాల శ్రీకాంత్ గారి పేరుతో 0.65 సెంట్లు ఆర్.ఓ.ఆర్.లో మార్పులు చేసి పట్టాదారు పాసుపుస్తకము ఫారం 1బి మరియు అడంగల్ కాపీలు జారీచేసి యున్నారు. అనాటికే కౌలుదారు అయినటువంటి క్రోసూరు నరసింహారావు, తండ్రి : సుబ్బారావు, లేమల్లె గారి స్వాధీనములో ఉండి యున్నది. యంపరాల బుచ్చయ్య చౌదరి గారు మరియు యంపరాల శ్రీకాంత్ గారు కూడా ఎట్టి అభ్యంతరము లేకుండా క్రోసూరు నరసింహారావు గారిని కౌలుదారుగా కొనసాగించు చున్నారు.

ఇట్టి పరిస్థితిలో యంపరాల బుచ్చిబాబు, తండ్రి : లేటు రామారావు గారు, లేమల్లె, అమరావతి తాహసీల్దారు గారి వద్దకు వచ్చి తాను 10-04-2019న OS 481/18 దావాలో రెండవ అదనపు జిల్లా కోర్టు నుండి డిక్రీ పొందినాను అని సదరు డిక్రీ కాపీని వారికి సమర్పించి ఆర్.ఓ.ఆర్ లో తమ పేరును మార్చవలసినదిగా కోరియున్నారు. అంతట తహసీల్దారు గారు నా క్లయింట్‌లో 2వ వారైన యంపరాల బుచ్చయ్య చౌదరి గారికి మరియు 3వ వారైన యంపరాల శ్రీకాంత్ గారికి నోటీసు జారీచేసియున్నారు. అంతట మా క్లయింట్ తహసీల్దారు గారు వద్దకు వెళ్లి వారి అభ్యంతరములు తెలియపరచి యున్నారు. తదుపరి OS 481/18 దావా గురించి విచారించుకొనగా ఆ దావాలో డిక్రీ మోసపూర్వకముగా పొంది నాది అని మా క్లయింట్ అయినటువంటి యంపరాల వెంకట్రావు గారి మరియు వారి తల్లితండ్రులు మరియు సోదరి సంతకములు ఫోర్జరీ చేసి రెండు caveats దాఖలు చేసినట్లును దరిమిలా మా క్లయింట్లు ఎలాంటి నోటీసులు లేకుండా క్లయింట్ తరఫున మరియు తండ్రి, తల్లి, సోదరి తరఫున కె.ఎం.వి. హనుమాన్ మరియు బి. బాజీ మరియు వై.ఎస్.వి.హెచ్. ప్రసాద్ అను ప్లీడర్ల చేత వకాల్తులు దాఖలు చేయించి అన్సరు దఖలు చేయకుండా ఎక్సార్టీ డిక్రీ పొందినట్లుగా తెలిసినది. పైన చెప్పిన ముగ్గురు లాయర్లు మరియు యంపరాల బుచ్చి బాబు, తండ్రి : లేటు రామారావు కలిసి సంతకములు ఫోర్జరీ చేసి డిక్రీ పొందినట్లుగా తెలిసినది కనుక యంపరాల బుచ్చిబాబు మీద మరియు ముగ్గురు లాయర్లు మీద నా క్లయింట్ యంపరాల వెంకట్రావు ఆయన సోదరి మరియు కుమారులు సివిల్ మరియు క్రిమినల్ కేసు ను OS 120/21 నాలుగొవ అదనపు జిల్లా కోర్టు లో మరియు గుంటూరు పట్టాభిపురం పోలీస్ స్టేషన్ నందు FIR నంబర్ 9/2023 ద్వారా కేసు వేసి యున్నారు, సదరు కేసులు నిల్వలో వుండి వున్నవి.

ఇట్టి స్థితిలో యంపరాల బుచ్చిబాబు, తండ్రి : లేటు రామారావు గారు, తాహసీల్దారు గారి వద్ద నుండి ఆర్.ఓ.ఆర్ లో తన పేరు మార్పించుకొని ఈ ఆస్తిని అమ్ముటకు లేదా తన బంధువుల పేరున రిజిస్టరు చేయుటకు ప్రయత్నం చేయుచున్నాడు అని తెలిసినది. కనుక ఎవరైనా ఈ నోటీసు షెడ్యూలు దాఖలు ఆస్తి పై ఎటువంటి లావాదేవీలు జరిపినా అవి మా క్లయింట్‌ను బైండు చేయజాలవని అట్లు జరిపినవారు నష్టపోదురు మరియు వారిపై చట్టరీత్య తగు చర్యలు తీసుకొనబడునని ఇందు మూలముగా తెలియపరచడమైనది.

షెడ్యూలు : ఐటమ్ నెం.1 : గుంటూరు జిల్లా, అమరావతి సబ్ రిజిస్ట్రారు ఆఫీసు, కర్లపూడి శివారు, లేమల్లె గ్రామము, డి.నెం.363/3ఎ. 1.31 సెంట్లు స్థలము హద్దులు : **తూర్పు :** యంపరాల లక్ష్మీనరసమ్మ, **దక్షిణం :** యంపరాల రాజకుమారి, **పడమర :** బండారు నాగేశ్వరరావు, **ఉత్తరం :** 14వ మైలు టూ ఉంగుటూరు రోడ్డు. **ఐటమ్ నెం.2 :** గుంటూరు జిల్లా, అమరావతి సబ్ రిజిస్ట్రారు ఆఫీసు, కర్లపూడి శివారు, లేమల్లె గ్రామము, డి.నెం.339/4. 580 చ.గ. స్థలము హద్దులు : **తూర్పు :** ఎలిమెంటరీ స్కూల్, **దక్షిణం :** ముస్లిం సమాధులు, **పడమర :** పంచాయితీ బజారు, **ఉత్తరం :** సిమెంట్ రోడ్డు.

ఇట్లు : **డి. కోటేశ్వరరావు,** అడ్వకేట్ & అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, రాజేంద్రనగర్, గుంటూరు. ఫోన్ : 9440259303

ఆంధ్రజ్యోతి సండే క్లాసిఫైడ్స్ SUNDAY CLASSIFIEDS

TO-LET JOB WANTED

ఉద్యోగావకాశాలు

→ Wanted Radio Jockey (RJ Telugu) for Radio Station, Guntur. www Contact: 9573931942, Email: info@radioranjancards.org AJG- 239322

→ Wanted Warden for Women's Hostel Guntur Contact Phone : 9676770117, 9392231954 Email: cardsguntur@yahoo.com AJG- 239321

→ గుంటూరులోని ప్రముఖ స్కూల్‌లో 1st to 5th Class వరకు టీచింగ్ చేయుటకు లేడీ టీచర్స్ కావలెను. టైమింగ్ : 9 am to 5 pm. జీతం : 20- వేలు, సంప్ర॥ 90008 12161 AJG- 239325

→ ప్రముఖ మెడికల్ హోల్ సేల్ షాప్ నందు సేల్స్ కమ్ కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు లేడీస్ స్టాఫ్ కావలెను. టైమింగ్స్ : 10 AM to 6 PM. శాలరీ : 20,000/-. సంప్ర॥ 6305711273 AJG- 239324

→ పదవల ప్యాకింగ్ సెంటర్ : గుంటూరు, బ్రాడీపేట, 4వలైను నందు పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్ మెన్స్ మరియు సేల్స్ గర్ల్స్ కావలెను. ఆసక్తికరమైన జీతం ఇవ్వబడును. సంప్ర॥ సెల్ : 8801223000 AJG- 239323

→ VM MARKETING గుంటూరు సిటీలో FMCG కంపెనీ నందు పనిచేయుటకు సిబ్బంది కావలెను. అర్హత : 10th Pass / Fail, జీతం : 12,000/- నుండి 15,000/-. సంప్ర॥99662 69569, 72888 96267 AJG-GNT1

→ గుంటూరు సిటీలోని ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ సిబ్బంది టెలికాలర్స్, కంప్యూటర్ ఆపరేటర్ (F) కావలెను. సంప్ర॥ 99591 27008 AJG- 239184

→ శ్రీ గురు రాఘవేంద్ర అకాడమి స్టూడెంట్స్‌కు కంప్యూటర్ కోర్సులు నేర్పించుటకు టీచర్స్ కావలెను. శ్రీ రాఘవేంద్ర విద్యానికేతన్, మారీస్‌పేట, తెనాలి. సంప్రదించండి : ఫోన్ : 9441641693, 99853 33932 AJG- 239273

→ WANTED TEACHERS1st to 5th All Subjects, 6th to 10thTELUGU, HINDI & PHYSICS. SIDDHARTHA SCHOOL, VENKATA KRISHNA PURAM. Phone No:-9948345126 AJG- 239326

→ WANTED MONITORING STAFF AGE :21 TO 25,RECENT DEGREE FRESHERS,ONLY MALES,SALARY 13 TO 20 K.SEND RESUME TO srisaismservices@gmail.com KC-269

→ NEED FEMALE ACCOUNTANT WITH 3 to 5 years exp. in tally prime, excel & whole typing. timings : 10 A.M. to 7 P.M, eng, telugu, hindi must. Ph : 94415 47648 SAAA-930

→ Hiring Chess Coaches Eligibility: any Graduation Telugu & English communicationLocation : Guntur Contact: 9063142105 RK-2293

→ ప్రముఖ ఆడిట్ ఆఫీస్ నందు Qualified or Semi-qualified Chartered Accountant's మరియు B.Com+Tally ERP అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. అడ్రస్ : 4/17, బ్రాడీపేట, గుంటూరు. ఫోన్ : 8886411177 RK-2295

→ గుంటూరు, నల్లపాడు రోడ్డులో గల శ్రీ నాగసాయి మందిరంలో స్వామి వారికి అర్చనాది కైంకర్యములు చేయుటకు అర్చకులు కావలెను. వసతి మరియు జీతము ఇవ్వబడును. వ్యక్తిగతముగా సంప్రదించవలెను. మేనేజర్: 93927 43225 AJG-239304

→ ప్రముఖ క్లాత్ షోరూమ్ గుంటూరులో పనిచేయుటకు అనుభవం కలిగిన సేల్స్‌మెన్ మరియు హెల్పర్స్ కావలెను. సిటీ లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 98494 14145 AA-222

బోర్ వెల్స్

→ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887. AAA-10209

అమ్మకము

→ పొన్నూరు రోడ్ పాత గుంటూరు పోలీస్ స్టేషన్‌కు 200 మీ.ల దూరంలో తూర్పు ఫేస్ గల 272 చ.గ.ల 2 అంతస్తుల ఇల్లు అమ్మకానికి కలదు. అద్దె 45,000 వచ్చును. ఇంటి ముందు 100 అ॥ల రోడ్ ఉంది. సంప్ర॥ 63027 27534 AJG- 239327

→ 40 లక్షల విలువ చేసే, లైట్ వెయిట్ రాళ్లు తీసే సెమీ ఆటోమేటెడ్ ప్లాంట్ & మెషినరీ మొత్తంగా కేవలం 15 లక్షలకు మాత్రమే అమ్మబడును. ఫోన్ : 9676991122 AJG- 239182

తక్కువ ధరకే CRDA ప్లాట్లు
నేటి మీ పెట్టుబడి మీ భవిష్యత్తును చేస్తుంది
శుభప్రదం... సురక్షితం... సుసంపన్నం
★ ప్రతిపాదిత అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నందివెలుగు నుండి 4.5 కిలోమీటర్లు దూరంలో
★ తెనాలి పరిసరప్రాంతాలలో ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకే CRDA ప్లాట్లు లభించును.
13 వెంచర్లు దిగ్విజయంగా పూర్తి చేసుకున్న ANJANEYA వారి నూతన వెంచర్
మారుతీ డెల్టా సిటీ
గోలి డాంక రోడ్, తెనాలి
శీఘ్రపడండి ప్లాటును మీ సొంతం చేసుకోండి
★ కేవలం 2 లక్షలు చెల్లించి మిగతా మొత్తాన్ని బ్యాంకు రుణాన్ని పొంది మీ ప్లాటును సొంతం చేసుకోండి.
ANJANEYA AP RERA CRDA
Tenali Office: Sri Ganadeva Complex, Near Town Church, TENALI
✆: 99859 65201, 90323 31199

బిల్డింగ్ అమ్మబడును

→ తెనాలి నాజరుపేట మల్లెల వారి వీధిలో డి.నెం. 1-12-7 లో పాత బిల్డింగ్ 226-Y అమ్మబడును. సంప్రదించండి : RAO-9652348050 AJG-210441

రియల్ ఎస్టేట్

→ తెనాలి మరియు పరిసర ప్రాంతాలలో ఇల్లు, ఇళ్ళ స్థలాలు కొనదలచిన మరియు అమ్మవలసిన వారు సంప్రదించండి : 7981259932, 8008606975. AJG-210444

→ గుంటూరు సిటీకి అతి సమీపంలో పేరేచర్ల NRI IT College ప్రక్కన మరియు ORR కి మధ్యలో AP CRDA ప్లాట్లు కలవు. 99591 27008 AJG- 239185

→ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. Ph: 73823 96677. SAAA-928

SHARES

→ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్స్ & టెక్నికల్స్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్ / సండే బ్యాచ్) ఫ్యాకల్టి బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, GNT, Cont : 98854 69566. RK-2280

FLAT FOR SALE

→ గుంటూరు గుజ్జనగుండ్ల పెద్ద పలకలూరు రోడ్డు కొంటెట్ ఆఫీస్ Opp. రోడ్డులో సాయికృష్ణ నగర్ 3వ లైన్‌లో శ్రీ సాయి కృష్ణ ఆర్కేడ్ లో 3 BHK ఇండిపెండెంట్ 5 ఫ్లాట్స్. Each flat - 2313 Sft, తూర్పు ఫేసింగ్ ఫుల్ ఫినిష్ ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 98494 70552, 91103 80983. RK-2279

→ పొన్నూరు రోడ్డు బ పి డి కాలనీ మెయిన్‌రోడ్ ఆనంద్ నిలయం అపార్ట్‌మెంట్లో ఫుల్ ఫర్నిష్డ్ 2Bhk, వెస్ట్ ఫేసింగ్ 1000 Sft, కలిగిన ఫ్లాట్ అమ్మబడును. ఫోన్ : 9866029854, 63027 46458 RK-2294

బిల్డింగ్ డిమాలిష్

పాత బిల్డింగ్ పగులకొట్టబడును

→ పాత పెంకటిల్లు, పాత రేకుల షెడ్డు, పాత కలప కొనబడును. పాత దర్వాజాలు, పాత కిటికీలు కొనబడును. పాత సిమెంట్ రేకులు, ఐరన్ రేకులు కొనబడును. గుంటూరు. సంప్ర॥98850 16500, 95051 21245 AJG-238769

అద్దెకు

→ గుంటూరు, అరండల్‌పేట 11/1 వలైను, డోర్ నెం. 6-11-42 నందు గ్రౌండ్ ఫ్లోర్ ఆఫీస్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. పార్కింగ్ సౌకర్యం కలదు. 7396887273, 9492716403 AJG- 239314

→ గుంటూరు, హరిహరమహల్ సినిమా హాల్ వెనుక, ఇండియన్ బ్యాంక్‌పైన 1st Floor 3000 Sft కమర్షియల్ ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. ఫోన్ : 98485 66343 AJG- 239317

→ అంకమ్మనగర్ మెయిన్ రోడ్, యస్సీ బంగ్లా ఎదురు 24 గం. మంచినీటితో ఫ్యామిలీకి, బ్యాచిలర్స్‌కు రెండు గదుల పోర్షన్ మరియు 3వ ఫ్లోర్‌లో డబుల్ రూమ్ అద్దెకు గలవు. సెల్ : 99591 25860 RK- 2282

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు
ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు
99854 03281
సమయం :
ఉ॥ 10:00 గం॥ల నుండి
సా॥ 06:00 గం॥ల వరకు
(సోమవారం నుండి శనివారం వరకు)

→ గుంటూరు, అరండల్‌పేట, 4వలైను, మెయిన్ రోడ్డు, తూర్పు ఫేసింగ్ 700 Sft కలిగిన షాపు అద్దెకు ఇవ్వబడును. అరండల్‌పేట 4/4 శివాలయం సెంటర్, ఫోన్ : 9059999222 RK - 2250

లీకేజీ సమస్యలా?

→ బాత్ రూమ్ లీకేజ్ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజీపైనైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్ర॥ 9642458892 AJG-239156

ఎడ్యుకేషన్

ఒకే సం॥లో టెన్త్, ఇంటర్

→ ఒకే సం॥లో టెన్త్, ఇంటర్ (అన్ని గ్రూపులు) APOSS, NIOS, ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీల డిగ్రీ, పీజీ అన్ని గ్రూపులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. విజయవాణి హై స్కూల్, కొవెరం, తెనాలి. సెల్ : 9347847778 AJG-239272

SPOKEN HINDI

→ Learn Online / Offline Spoken Hindi / English, French & German within 30 Days. 100% Guarantee for all Ages. Free Demo. Cont : 98495 42456. AJB-102

చెదల నివారణ

→ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజారు, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213 AA-929

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన/క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

సదా మీ సేవలో

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పెదుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్రదించండి 99854 11227 99854 02292



జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ జె.వెంకటమురళి,అధికారులు

బాపట్లలోనే జిల్లా కోర్టు భవన సముదాయం ఉండేలా చర్యలు

- కలెక్టర్ జె.వెంకటమురళి

బాపట్ల,జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కోర్టు భవన సముదాయం బాపట్ల పట్టణంలోనే ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. జిల్లా కోర్టు భవన సముదాయానికి అవసరమైన స్థలాన్ని కలెక్టర్ శనివారం పరిశీలించారు. తూర్పు బాపట్లలో ఖాళీగా ఉన్న 7.5 ఎకరాల ప్రభుత్వ భూమిని పరిశీలించారు. అనంతరం ఇందిరానగర్‌లో ఖాళీగా ఉన్న 2.80 ఎకరాల భూమిని పరిశీలించారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ప్రభుత్వ అవసరాలకు వినియోగించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న భూమి స్థితిగతులపై ప్రభుత్వానికి నివేదిక పంపుతామన్నారు. ఈ నేపథ్యంలో సంబంధిత దస్త్రాలను పంపించాలని రెవెన్యూ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ సలీమా, మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి, సర్వేయర్లు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్‌ల పిల్లలకు తల్లికి వందనం వర్తింపచేయాలి

- రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.కృష్ణమోహన్



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.కృష్ణమోహన్

బాపట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలోని సర్పంచ్‌ల పిల్లలందరికి తల్లికి వందనం వర్తింప చేయాలని దీనిపై పంచాయతీరాజ్‌శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ స్పందించాలని రాష్ట్ర సర్పంచ్‌ల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి టి.కృష్ణమోహన్ కోరారు. ఈ విషయమై శనివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 13,325 గ్రామపంచాయతీలలో సర్పంచ్‌లు ఉంటే వారి పిల్లలకు తల్లికి వందనం వర్తింప చేయలేదన్నారు. గ్రామపంచాయతీలకు ప్రథమ పౌరులైన సర్పంచ్‌ల పిల్లలకు తల్లికి వందనం రాకపోవటం దారుణమన్నారు. సర్పంచ్‌లకు గౌరవవేతనం కేవలం నెలకి రూ.3 వేలు మాత్రమే ఇస్తూ ప్రభుత్వ ఉద్యోగులని చెప్పి ఈ విధంగా చేయటం సరికాదన్నారు. దీనిపై స్పందించి వర్తింప చేయాలని లేని పక్షాన ఆందోళన చేస్తామని ఆయన తెలిపారు.



స్వాధీనం చేసుకున్న వాహనాలతో వివరాలు తెలియజేస్తున్న డీఎస్పీ జి.రామాంజనేయులు, సీఐ ఆర్.రాంబాబు తదితరులు

దొంగల ముఠా అరెస్టు

- ఆరుబైక్‌లు, ఒకమోటారు, గోల్డ్ చైన్ స్వాధీనం
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ రామాంజనేయులు

బాపట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల పరిసర ప్రాంతాలలో దొంగతనాలకు పాల్పడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు డీఎస్పీ జి.రామాంజనేయులు తెలిపారు. పట్టణ పోలీసుస్టేషన్‌లో శనివారం సీఐ ఆర్.రాంబాబు, ఎస్ఐలు విజయ్‌కుమార్, చంద్రావతిలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ కూలీ పనులు చేసుకుంటూ చెడు వ్యసనాలకు బానిసలై విలాసవంతమైన జీవితం కోసం దొంగతనాలకు అలవాటు పడి బాపట్ల, వెదుళ్ళపల్లి, చీరాల ప్రాంతాలలో ఆరుబైక్‌లు, రెండు సవర్ల బంగారు చైన్, ఒక వాటరు మోటారు అపహరించారు. పట్టణంలోని జగనన్నకాలనీకి చెందిన పాలతోటి సురేష్ ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా రాజు నాగరాజురెడ్డి, ఉన్నం వంశీ, మల్లవోలు ధర్మతేజ మరో బాలుడితో పాటు షేక్ చందు, జాలాది జాన్‌వెస్లీలు 6 లక్షల 45 వేల రూపాయలు విలువ చేసే వాహనాలు అపహరించినట్లు తెలిసిందన్నారు. ఇందులో మొదటి నలుగురిని అరెస్టు చేశామన్నారు. చందు, జాన్‌వెస్లీలు పరారీలో ఉన్నట్లు తెలిపారు.

ఛలో హైదరాబాద్‌కు తరలిరావాలి

బాపట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఎంఆర్‌పీఎస్ నాయకులు మందా కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు రావటంపై హర్షం తెలియజేస్తూ ఈనెల 19వ తేదీన హైదరాబాద్‌లో ఎంఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం జరుగుతుందని వికలాంగుల హక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గాలిముట్టు కిరణ్ తెలిపారు. ఈ విషయమై శనివారం ఎన్జీవో‌హోమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సన్మాన కార్యక్రమానికి జిల్లాలోని దివ్యాంగులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భావపురి దివ్యాంగుల సేవాసమితి రాష్ట్ర అధ్యక్షుడు గోగన ఆదిశేషు, వికలాంగుల హక్కుల పోరాటసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాసరెడ్డి, నియోజకవర్గ అధ్యక్షుడు బాలసుందర్, జయప్రకాష్, కుంచాల కోటిరెడ్డి, జాలిరెడ్డి, గంటా నాగమల్లేశ్వరరావు, జానీబాషా, షేక్ సుభానీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న వికలాంగుల హక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కిరణ్

యోగా సాధనతో ఆరోగ్యం : ఎంపీడీవో

కర్లపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : యోగా సాధన వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని, అందరూ యోగా సాధన చేయాలని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం పంచాయతీ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాలు సందర్భంగా మండలస్థాయి అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మండల పరిషత్ నుంచి ఐలెండ్ సెంటర్ వరకు శనివారం ర్యాలీ, మానవహారం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాసరావు, జడ్పీటీసీ పిట్ల వేణుగోపాలరెడ్డి, ఉపసర్పంచ్ పఠాన్ అహ్మద్ బాషా, రాఘవులు, పంచాయతీ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు తదితరులు

- కర్లపాలెం మండలం నల్లమోతువారిపాలెం గ్రామంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా గ్రామస్థులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు యోగాసన కార్యక్రమంలో పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు, యూనిట్ ఇన్‌చార్జి మాడా శ్రీనివాసరావు, టీడీపీ, జనసేన గ్రామపార్టీ అధ్యక్షుడు మునిపల్లి చిన్న, గరిగంటి శ్రీనివాసరావు, నీటి సంఘం ఉపాధ్యక్షుడు నాగాంజనేయులు, కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటర్నెట్ వైర్లు తొలిగింపు

- పట్టణంలో నిలిచిపోయిన నెట్ సర్వీస్‌లు
- ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు



సూర్యలంకరోడ్డులో కట్ చేసి పడేసిన కేబుల్ వైర్లను లాగికడుతున్న నిర్వాహకులు

బాపట్ల, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల పట్టణంలో రెండు రోజులుగా విద్యుత్ స్తంభాలకు ఏర్పాటు చేసిన ఇంటర్నెట్ వైర్లను మున్సిపల్ అధికారులు కట్ చేసి పడేస్తున్నారు. ఇష్టానుసారంగా స్తంభాలకు వైర్లు అమర్చి మున్సిపాలిటివారు ఏర్పాటు చేసే రోప్‌లైటింగ్‌కు ఆటంకంగా ఉండటం వల్లే తొలిగిస్తున్నట్లు కమిషనర్ జి.రఘునాథరెడ్డి తెలిపారు. రథం బజారులోని శ్రీభావన్నారాయణస్వామి దేవాలయం దగ్గర నుంచి సూర్యలంకరోడ్డులోని శ్రీప్రపత్యాంజనేయస్వామి దేవాలయం వరకు వైర్లు మొత్తం కట్ చేసి పడేశారు. దీనివల్ల నెట్ సర్వీస్‌లు పెద్ద ఎత్తున నిలిచిపోయాయి. రెండురోజులుగా వినియోగదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఇంటర్నెట్ సెంటర్‌ల వారికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా రోప్‌లైట్ల పేరుతో ఈవిధంగా తొలిగించటం సరికాదంటున్నారు. అదేవిధంగా సేవలు నిలిచిపోవటంతో వినియోగదారులు కూడా అధికారుల తీరును తప్పుపడుతున్నారు. కాగా ఈ విషయమై కమిషనర్ జి.రఘునాథరెడ్డిని వివరణ కోరగా విద్యుత్ స్తంభాలకు ఇష్టానుసారంగా వైరు చుట్టలుగా కట్టి తగిలించటం వల్ల లైట్లకు ఇబ్బందిగా ఉండటంతో తొలిగించి సక్రమంగా ఏర్పాటు చేసుకోవాలని చెప్పినప్పటికి పట్టించుకోకపోవటం వల్లే ఈ విధంగా చేశామన్నారు. బీఎస్ఎన్ఎల్‌వారు మాత్రం సక్రమంగా ఏర్పాటు చేసుకోవటం వల్ల ఇబ్బంది లేకుండా ఉందన్నారు. మిగిలిన వారు సక్రమంగా ఏర్పాటు చేయలేదన్నారు. ఇంకా ఉన్న వైర్లను కూడా తొలిగించకముందే రోప్‌లైట్లకు ఆటంకం లేకుండా సక్రమంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లేకుంటే వాటిని కూడా తొలిగిస్తామని చెప్పారు.

కడుపుకోతకు రెండేళ్లు

- నిందితులు నా కళ్లముందే తిరుగుతున్నారు
- దారుణ హత్యకు గురైన అమర్నాథ్‌గౌడ్ తల్లి ఆవేదన



చెరుకుపల్లిలో బాలుడి మృతదేహంతో ధర్నా చేస్తున్న అప్పటి టీడీపీ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ (ఫైల్)

(బాపట్ల, రేపల్లె– ఆంధ్రజ్యోతి)

అల్లరిమూక తన అక్కని వేధిస్తున్నారని ఎదురెళ్లిన ఆ బాలుడ్ని దహించేసిన దుర్మార్గుల ఉదంతానికి రెండేళ్లు అవుతుంది. తల్లికి కడుపుకోతను మిగిల్చిన దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. నాడు ఎదురెళ్లిన బిడ్డ నేడు లేడు. నాడు ఇంటర్ చదువుతున్న బాలిక ఇప్పుడు బీటెక్ చేస్తోంది. తన అక్కను ఎందుకు వేధిస్తున్నారని ప్రశ్నించిన పాపానికి చెరుకుపల్లి మండలం రాజోలు సమీపంలో 2023 జూన్ 16న పదో తరగతి చదువుతున్న అమర్నాథ్‌గౌడ్‌ను అతి కిరాతకంగా పెట్రోలు పోసి తగలబెట్టారు. వైసీపీ నేతలతో సన్నిహితంగా ఉండే పాము వెంకటేశ్వర్‌రెడ్డి సహా మరో ముగ్గురికి ఈ దారుణ ఘటనలో భాగస్వామ్యం ఉన్నట్లు పోలీసులు గుర్తించి అరెస్టు చేశారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కేసు విచారణను త్వరితగతిన పూర్తి చేస్తామన్న నాటి పాలకుల హామీ అమలుకు నోచుకోలేదు. పైగా 45 రోజులకే నిందితులు బెయిల్‌పై బయటకు వచ్చారు. బెయిల్‌పై వచ్చిన నిందితులు తిరిగి బాధిత కుటుంబాన్ని వేధించే సాహసానికి పూనుకున్నారు. ఇప్పటికీ నిందితులు తన కళ్ల ఎదుటే తిరుగుతున్నారని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీయాల్సిన పరిస్థితి ఉందని ఆ తల్లి వాపోతుంది. అధికారంలోకి రాగానే ఆ కేసుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. కేసుకు సంబంధించి హైకోర్టు న్యాయవాది కావూరి గోపీనాథ్‌ను స్పెషల్ కౌన్సెల్‌గా నియమిస్తూ గడచిన నెలలో ఉత్తర్వులు జారీ చేసింది.

త్వరగా శిక్షపడడం ఒక్కటే...

నిందితులకు త్వరగా శిక్ష పడాలని బాధిత కుటుంబం కోరుకుంటోంది. గత ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే ఈ కేసును నీరుగార్చే ప్రయత్నం చేసిందని, లేకుంటే ఈ పాటికి కేసు ఓ కొలిక్కి వచ్చేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. నిందితులకు శిక్ష పడడంతో పాటు వైసీపీ నేతల సేవలో తరిస్తూ బాధితులు ఇచ్చిన ఫిర్యాదును బుట్టదాఖలు చేసిన ఖాకీల పాత్ర కూడా విచారణలో తేటతెల్లం కావాలనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

వైభవంగా జిల్లెళ్ళమూడి అమ్మ అనంతోత్సవాలు



అనసూయ మహాదేవి అమ్మవారికి అభిషేకాలు నిర్వహిస్తున్న భక్తులు

బాపట్లరూరల్, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం జిల్లెళ్ళమూడి గ్రామంలో ఉన్న విశ్వజననీ మాతృశ్రీ అనసూయ మహాదేవి అమ్మవారి దివ్యసన్నిధిలో అనంతోత్సవాలు మూడు రోజులు నుంచి ఎంతో విశేషంగా జరుగుతున్నాయి. మూడోవ రోజు శనివారం సహస్రమృత్తిక కలశాలతో అమ్మవారి మూలవిరాట్‌ను అనేక మంది భక్తుల సమక్షంలో సహస్ర ఘటాభిషేకం ఎంతో దివ్యంగా జరిగింది. ఈ అభిషేక కార్యక్రమంలో పాల్గొనేందుకు రెండు తెలుగు రాష్ట్రాలు నుంచి అమ్మ భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి కైంకర్యాలలో పాల్గొని అమ్మవారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అమ్మవారికి పూలంగి సేవ, సామూహిక శ్రీలలిత సహస్రనామ స్తోత్రపారాయణ మహారతులతో ఈ కార్యక్రమాలు ముగిశాయ విశ్వజననీపరిషత్ టెంపుల్‌ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదు : ఎంపీడీవో

కర్లపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : షాపుల వారు రోడ్ల మీద కొచ్చి వ్యాపారం చేస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించరాదని ఎంపీడీవో అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం సెంటర్‌లోని గణపవరం రోడ్డులో షాపు ముందు కొబ్బరిబొండాలు పెట్టి వ్యాపారం చేస్తున్న విధానాన్ని శనివారం ఎంపీడీవో పరిశీలించి రోడ్డు మీదకు వచ్చి వ్యాపారం చేయకూడదని, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించకూడదని వ్యాపారస్తులకు తెలియజేశారు. రోడ్డు ముందు కొచ్చి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వ్యాపారం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వ్యాపారస్తును హెచ్చరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.వెంకటేశ్వర్లు

నాటుసారా, డ్రగ్స్ ప్రమాదకరం

- జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

నిజాంపట్నం (రేపల్లె), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఆల్కాహాల్, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలు వ్యక్తులపై కాకుండా కుటుంబంపైన, సమాజంపైన తీవ్ర ప్రభావం చూపుతుందని బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్ బి.వెంకటేశ్వర్లు అన్నారు. నిజాంపట్నం పంచాయతీ కార్యాలయంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆధ్వర్యంలో శనివారం కేర్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ నాటుసారా, డ్రగ్స్ సేవించటం ద్వారా ఆరోగ్యం దెబ్బతినటంతోపాటు కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి నెలకొందన్నారు. నగరం ఎక్సైజ్ సీఐ శ్రీరామ్‌ప్రసాద్ మాట్లాడుతూ తీరప్రాంతంలో నాటుసారా అరికట్టేందుకు ప్రత్యేక దృష్టిసారించామని, ఎవరైన నాటుసారా తయారు చేస్తే ఉపేక్షించేది లేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. డ్రగ్స్ బారిన పడకుండా కృషి చేస్తామని గ్రామస్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, సర్పంచ్ పోలేరమ్మ, సెక్రటరీ శ్రీనివాసరావు, వీఆర్‌వో ఆంజనేయులు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

వేమూరులో యోగాంధ్ర కార్యక్రమం

వేమూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : వేమూరులో శనివారం ఎంపీడీవో రవికుమార్ ఆధ్వర్యంలో యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలో ర్యాలీ జరిపి అనంతరం రోశయ్య మీటింగ్ హాలులో యోగ సాధన కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి అమిర్ బాషా యోగసాధన ప్రయోజనాన్ని వివరించారు. మండల పరిషత్ కార్యాలయం సూపరింటెండెంట్ అనురాధ, డిప్యూటీ తహసీల్దార్ రవీంద్ర, పంచాయతీ ఇన్‌చార్జి ఈవో నవరాణి, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.



వేమూరులో యోగాంధ్ర ర్యాలీ నిర్వహిస్తున్నచిత్రం

యోగాతో శారీరక మానసిక ఉల్లాసం

కొల్లూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : యోగాసనాలతో శారీరకంగా, మానసికంగా ఉల్లాసం చేకూరుతుందని ఎంపీడీవో కె.నరసింహారావు అన్నారు. కొల్లూరులోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం యోగాంధ్ర శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు శిక్షణలో భాగంగా యోగసనాలు నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం వద్ద నుంచి యోగాంధ్ర గురించి వివరిస్తూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు గుమ్మడి రామ్మోహనరావు పాల్గొన్నారు.



యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్న ఎంపీడీవో నరసింహారావు, కార్యదర్శి మల్లికార్జున తదితరులు

చెరుకుపల్లిలో పల్లెనిద్ర



స్థానికులతో మాట్లాడుతున్న డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు

చెరుకుపల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : చెరుకుపల్లిలోని కస్తూరి భాయి పేటలో శుక్రవారం రాత్రి పోలీసులు పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డీఎస్పీ ఆవుల శ్రీనివాసరావు స్థానికులకు రోడ్డు ప్రమాదాలు, సైబర్ క్రైమ్, బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీఐ సురేష్‌బాబు, ఎస్ఐ అనిల్‌కుమార్ స్థానిక నేతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పంట కాల్వలకు మరమ్మతులు చేయరూ!

- భారీ వర్షాలకు పంటలు మునుగుతాయని రైతుల ఆందోళన
- ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించాలని వేడుకోలు



పంట కాల్వలో చేరిన గుర్రపు డెక్క, జమ్ము

కర్లపాలెం, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : భారీవర్షాలు వస్తే పంటకాల్వలలో నీరు ఎక్కువై వర్షపునీరు, మురుగునీరు ఎక్కువగా నిలబడి పంటలు ఏమైపోతాయోనని రైతులు దిగులుచెందుతున్నారు. మండలంలోని కర్లపాలెం చింతాయపాలెం, నక్కలవారిపాలెం, గణపవరం, పెదపులుగువారిపాలెం గ్రామాల పొలాల గుండా సముద్రంలోకి పొలాల మురుగునీరు వెళుతుంది. గత 6 సంవత్సరాలు నుంచి మరమ్మతులకు నోచుకోకపోవటంతో గుర్రపుడెక్క, జమ్ము, తమ్మచెట్లు, తాడిచెట్లతో డ్రైనేజి కాల్వ నిండిపోయింది. కాల్వ పారుదల లేక కొద్దిపాటి వర్షానికి సైతం నెలల తరబడి వర్షపునీరు నిల్వ ఉండి ప్రతి సంవత్సరం సుమారు 4 వేల ఎకరాలు ముంపునకు గురవుతుంది. దిగుబడులు తగ్గడం, భారీ వర్షాలు కురిస్తే పంట నష్టపోవటం జరుగుతుంది. దీనివల్ల పంటలు వేసుకోవాలంటే ధైర్యం చాలటం లేదని రైతులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి మురుగుకాల్వలకు మరమ్మతులు చేయాలని రైతులు కోరుతున్నారు.

లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులను లబ్ధిదారులకు అందజేస్తున్న ఆనందబాబు

భట్టిప్రోలు (కొల్లూరు), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు శనివారం పంపిణీ చేశారు. భట్టిప్రోలు, ఐలవరం గ్రామాలకు చెందిన దీపాల లక్ష్మీనరసమ్మ, కౌతరపు వెంకట సుబ్బారావు, దీపాల రామభద్రావతిలు అనారోగ్యంతో ప్రైవేటు వైద్యశాలల్లో చికిత్స పొందారు. తమ ఆర్థిక పరిస్థితులు అంతంత మాత్రమేనని ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సాయం అందించాలని ఎమ్మెల్యేకు విన్నవించుకోగా స్పందించిన ఆయన సీఎం ఆర్ఎఫ్ కార్యాలయానికి సిఫార్సు చేశారు. కార్యాలయం నుంచి దీపాల లక్ష్మీనరసమ్మకు రూ.94,892, వెంకట సుబ్బారావుకు రూ.50,000, రామభద్రావతికి రూ.31,278లు మొత్తం రూ.1,76,170లు చెక్కుల రూపంలో మంజూరయ్యాయి. ఆయా చెక్కులను క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు శనివారం అందజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే ఆనందబాబు కృతజ్ఞతలు తెలిపారు.

రేపల్లె రెడ్‌క్రాస్‌కు ద్వితీయస్థానం

రేపల్లె, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : రేపల్లె రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌కు రాష్ట్రంలోనే అత్యధిక రక్తసేకరణ చేసి ద్వితీయ స్థానంలో నిలవటంతో శనివారం వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ చేతులమీదగా రేపల్లె రెడ్‌క్రాస్ చైర్మన్ వసంతం వీరరాఘవయ్య బహుమతిని అందుకున్నారు. గుంటూరు భారతీయ విద్యాభవనంలో ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్ సమక్షంలో అవార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రేపల్లె రెడ్‌క్రాస్ చైర్మన్ వసంతం వీరరాఘవయ్య మాట్లాడుతూ మంత్రి అనగాని సత్యప్రసాద్ రక్తసేకరణలో అన్నిరకాల చేయూతనిచ్చారని తెలిపారు. అదేవిధంగా జిల్లాలోని కాలేజీలు, విద్యార్థులు, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ల ఆధ్వర్యంలో ప్రజలు స్వచ్ఛందంగా రక్తాన్ని అందించారని ఈ బహుమతి రావటానికి వారందరి కృషి ఉందన్నారు. ఈ సంవత్సరంలో మంత్రి సత్యప్రసాద్ కృషితో నాట్కో ఫార్మా ఆర్థిక సహకారంతో రేపల్లె బ్లడ్ బ్యాంక్‌ను కాంపోనెంట్ బ్లడ్ బ్యాంక్‌గా తీర్చిదిద్దటానికి అవసరమైన అన్నిరకాల ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో ఈప్రక్రియ పూర్తి కానున్నదన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ నారాయణ, రెడ్‌క్రాస్ సొసైటి ఏపీ చైర్మన్ యార్లగడ్డ దశరథరామారావు, కోశాధికారి పి.రామచంద్రరావు, వడ్లమాను రవి తదితరులు పాల్గొన్నారు.



రేపల్లె రెడ్‌క్రాస్‌కు రాష్ట్రస్థాయి అవార్డును అందిస్తున్న ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్‌యాదవ్

తల్లుల మోముల్లో చిరునవ్వులు కురిపించిన ప్రభుత్వం

చెరుకుపల్లి, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంలో సూపర్‌సిక్స్‌లో భాగంగా తల్లికివందనం పథకం అమలు చేసిందని టీడీపీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎంతమంది పిల్లలు ఉన్నా అంతమందికి తల్లికి వందనం పథకం కింద ఏడాదికి రూ.15 వేలు అందిస్తామని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పథకం అమలు చేసి తల్లుల మోముల్లో చిరునవ్వులు కురిపించారన్నారు. ఈ పథకంపై అవహేళనగా మాట్లాడిన జగన్మోహన్‌రెడ్డి ఇప్పుడేం సమాధానం చెప్తారన్నారు. ఈ పథకం అందని వారు ఎవరైనా ఉంటే ఈనెల 26లోపు సంబంధిత సచివాలయాలలో సంప్రదించాలన్నారు. వారి జాబితాను పరిశీలించి అర్హులైన వారికి జూలై 5వ తేదీన పంపిణీ చేస్తారన్నారు.

ఆశా వర్కర్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

వేమూరు (చండూరు), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ స్థానానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు యడ్లపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యురాలు ఆర్.శ్రీనిధి ఒక ప్రకటనలో తెలిపారు. యడ్లపల్లి సచివాలయంలో ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ స్థానం భర్తీ చేసేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వైద్యురాలు తెలిపారు. దరఖాస్తు చేసుకునే వారికి కావాల్సిన అర్హతలు, స్థానికంగా ఉండి 25-45సంవత్సరాల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. విద్యార్హత పదవ తరగతి ఉత్తీర్ణులైన వారు, ఈనెల 20వ తేదీలోపు అభ్యర్థులు తమ దరఖాస్తును యడ్లపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో అందజేయాలని సూచించారు. ఇతర వివరాలకు ఆరోగ్య కేంద్రంలో సంప్రదించాలన్నారు.

జిల్లా మాజీ సైనికుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ఎన్నిక

నిజాంపట్నం (రేపల్లె) జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల జిల్లా మాజీ సైనికుల నూతన కమిటీ ఎన్నిక శనివారం జరిగినట్లు రాష్ట్ర అధ్యక్షుడు తాండ్ర సాంబశివరావు తెలిపారు. నిజాంపట్నం అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన ఎన్నికలో బాపట్ల జిల్లా సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షుడిగా చందోలుకు చెందిన మొహమ్మద్ ఆయుబ్, అధ్యక్షుడిగా బావాజీపాలేనికి చెందిన నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షుడిగా బాపట్లకు చెందిన బాలా శివారెడ్డి, జనరల్ సెక్రటరీగా రేపల్లె సబానిబేగ్, కోశాధికారిగా షేక్ నిజాముద్దీన్, లీగల్ అడ్వైజర్‌గా చినగంజాంకు చెందిన విఠల్‌రెడ్డిలను ఎన్నుకున్నారు. ఎన్నికల పర్యవేక్షణాధికారిగా షేక్ మస్తాన్, కనపర్తి మహారాజులు వ్యవహరించారు.



మాజీ సైనికుల నూతన కమిటీ సభ్యులు

అంగన్‌వాడీల పిల్లలకు తల్లికి వందనం వర్తింప చేయాలి

- సీఐటీయూ మండల కార్యదర్శి అగస్టీన్

వేమూరు, జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్ర ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అంగన్‌వాడీల పిల్లలకు కూడా వర్తింపచేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి అగస్టీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆయన శనివారం వేమూరులో విలేఖర్లతో మాట్లాడుతూ ఆదాయ పరిమితిని సడలించి సంవత్సరానికి రూ.2.30 లక్షల లోపు ఆదాయం ఉన్న వారికందరికీ తల్లికి వందనం వర్తింప చేయాలని కోరారు. ఎన్నికలకు ముందు స్కీం వర్కర్స్ అందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని చెప్పి ఈ రోజున వాటిని ఇవ్వకపోవడం అనేది మోసపూరితమైన చర్య అని పేర్కొన్నారు.

మృతి చెందిన మహిళా కార్యకర్తకు నివాళి

భట్టిప్రోలు (కొల్లూరు), జూన్ 14 (ఆంధ్రజ్యోతి) : అనారోగ్యంతో మృతి చెందిన మహిళా కార్యకర్త కూరపాటి రమాదేవి (60)కి పలువురు టీడీపీ నాయకులు నివాళులర్పించారు. భట్టిప్రోలు అద్దేపల్లికి చెందిన టీడీపీ మహిళా నాయకురాలు రమాదేవి శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా, పార్టీ నాయకులు ఎడ్ల జయశీలరావు, సుధీర్, డొక్కు శ్రీనివాసరావు తదితరులు ఆమె భౌతికాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాయిబాబా మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి క్రియాశీలక కార్యకర్తగా పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారన్నారు. ఆమె మృతి పార్టీకి తీరని లోటన్నారు. కోటేశ్వరరావు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.